

# అర్జున్.. ఆకాశంలో భారత గూఢచారి

- శత్రువుల స్థావరాలను పసిగట్టే ఆకాశ రాజు
- ఇంటెలిజెన్స్ వ్యవస్థలో కీలకంగా గద్ద
- పాక్, చైనా దేశాలకు పక్కలో బల్లెంగా మారిన తీరు

దీనిపేరు అర్జున్.. గూడచారి గద్ద. మన దేశ సైనిక వ్యవస్థకు అండగా, శత్రువు స్థావరాలపై కన్నేసి, శత్రువుల కదలికలను, శత్రుదేశాల డ్రోన్ల కదలికలను పసిగట్టి నిర్వీర్యం చేసే ఆకాశ రాజు ఈడేగ.


వివరాలు 2లో

oktelugu
క్షణం క్షణం.. నిఖార్సైన సమాచారం..
పేజీలు:08 శుక్రవారం 06, ఫిబ్రవరి 2026 instagram.com/oktelugu | epaper.oktelugu.com | twitter.com/oktelugu | facebook.com/oktelugunews

## తెలంగాణలో మునిసిపోల్స్

# గెలిచేది ఎవరంటే?


- పథకాల మీద అధికార కాంగ్రెస్ ఆశలు
- ప్రభుత్వ వైఫల్యాల మీద బీఆర్ ఎస్ ఫోకస్
- సేవ్ తెలంగాణ ఓట్ తెలంగాణ నినాదంతో బీజేపీ
- క్షేత్రస్థాయిలో బలమున్న చోట కమ్యూనిస్టుల పోటీ



116 మునిసిపాలిటీలు.. ఏడు కార్పొరేషన్లు.. బరిలో లెక్కకు మిక్కిలి పార్టీలు.. అందరి లక్ష్యం ఒక్కటే.. పీఠాన్ని దక్కించుకోవడం.. పథకాలు గెలిపిస్తాయని కాంగ్రెస్ నమ్ముతోంది. ప్రభుత్వ వైఫల్యాలే తమకు బలమని బీఆర్ఎస్ చెబుతోంది. సేవ్ తెలంగాణ నినాదం తమను నిలబెడుతుందని బీజేపీ భావిస్తోంది. వ్యూహాత్మక పొత్తులు తమకు లాభంచేకూర్చుతాయని కమ్యూనిస్టులు నమ్ముతున్నారు. ఇలా ఎవరి లెక్కలు వారివి. ఇప్పటికే అందరూ ప్రచారంలో మునిగిపోయారు. విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకుంటున్నారు. ప్రచారం ఎలా చేసినప్పటికీ.. అంతిమంగా ప్రజలు ఓటు వేయాలి. నాయకులను గెలిపించాలి. ఇదంతా ఈనెల 13న తెలుతుంది. అప్పటి దాకా సస్పెన్స్ థ్రిల్లర్ కొనసాగుతూనే ఉంటుంది.

ఓకే తెలుగు, బ్యూరో చీఫ్

వివరాలు 7వ పేజీలో




వివరాలు 5వ పేజీలో

ఏపీలో గెలుపు ఆ పార్టీదే.. సంచలన సర్వే!

# కూటమి జోరు

## వైకాపా బేజారు



- ఏపీ ప్రజల నాడి పట్టుకున్న సీ-ఓటర్ సర్వే!
- వైసీపీకి భారీ షాక్.. కూటమికి పెరిగిన ఓటు బ్యాంకు..
- చంద్రబాబు మేజిక్ రిపీట్: 25 ఎంపీ స్థానాల్లో 24 కూటమికే..
- తగ్గని క్రేజ్.. పెరిగిన బలం.. ఏపీలో తిరుగులేని శక్తిగా ఎన్డీయే కూటమి!
- జగన్ కోటలో బీటలు.. 39 శాతానికి పడిపోయిన వైకాపా ఓటు షేర్!
- సంక్షేమం +అభివృద్ధి = మళ్ళీ కూటమి సర్కార్
- ఇండియా టుడే సర్వేలో ఆసక్తికర అంశాలు!

ఓకే తెలుగు, బ్యూరో చీఫ్

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ వాతావరణం మరోసారి వేడెక్కింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తున్నా, ప్రజాధారణ ఏమాత్రం తగ్గలేదని తాజా సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఇండియా టుడే - సీ ఓటర్ సంయుక్తంగా నిర్వహించిన 'మూడ్ ఆఫ్ ది నేషన్ - 2026' సర్వే ఫలితాలు విడుదలయ్యాయి. ఒకవేళ ఏపీలో ఇప్పటికిప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగితే, ఎన్డీయే కూటమి క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని ఈ సర్వే తేల్చి చెప్పింది. గత ఎన్నికల కంటే ఓటు శాతం మెరుగుపడటం రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.




Movie Review

## యుఫోరియా రివ్యూ ఎలా ఉందంటే?

వివరాలు 3వ పేజీలో

## కాపులతో జగన్ రాజకీయ కాక!

# కాపుల పేరుతో వైసీపీ రాజకీయం?

అధికారంలో ఉన్నప్పుడు ఒక వర్గం... ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో వర్గం. ఇదే జగన్ రాజకీయ వ్యూహమా? అంబటి రాంబాబు అరెస్టుతో మొదలైన పరిణామాలు కాపు రాజకీయాన్ని మళ్లీ వేడెక్కించాయి. కాపులపై కక్ష అంటూ వైసీపీ రేపుతున్న ఆందోళనలు, ముద్రగడ పద్మనాభం మరోసారి రాజకీయ పావుగా మారుతున్నారా అన్న అనుమానాలకు దారి తీస్తున్నాయి. ఈ క్రమంలో ముద్రగడ కుమార్తె క్రాంతి చేసిన సంచలన వ్యాఖ్యలు జగన్ రాజకీయాన్ని కొత్త చర్చకు తెచ్చాయి.

- ప్రతిపక్షంలో కాపులు.. అధికారంలో రెడ్లు!
- తుని రైలు దహనం నుంచి ఇప్పటి వరకు..
- ఐదు శాతం ఈబీసీ కోటా రద్దుతో మౌనం
- ముద్రగడకు పదవి లేదు.. పథకాలు లేవు
- జనసేన నుంచి వైసీపీలోకి ముద్రగడ
- 'నాన్నను బలి పశువు చేస్తున్నారు'
- జగన్ రాజకీయంపై కుమార్తె క్రాంతి ఘాటు విమర్శలు



వివరాలు 4వ పేజీలో

## ఇది మన అర్జున్

# ఆకాశంలో గూఢచారి

**శత్రువుల స్థావరాలను పసిగట్టే ఆకాశరాజు**
**ఇంటెలిజెన్స్ వ్యవస్థలో కీలకంగా గద్ద**
**పాక్, చైనా దేశాలకు పక్కలో బల్లెంగా మారిన తీరు**



దాని పేరు అర్జున్. ఆకాశం లో అలుపు అనేది లేకుండా తిరుగుతుంది. తన చూపుతో ఎంతటి చిన్న వస్తువునైనా కనిపెడుతుంది. అది ప్రమాదకరం అని తెలిస్తే వెంటనే నాశనం చేస్తుంది. చూసి రమ్మంటే కాల్చివచ్చి బూడిదను తీసుకొస్తుంది. అలాగని ఇదేమి యుద్ధ విమానం కాదు. ఫైటర్ జెట్ కాదు. ఇంతకీ ఇదేంటంటే..

**పూర్వకాలంలో యుద్ధాలు చేస్తున్నప్పుడు**

పూర్వకాలంలో యుద్ధాలు చేస్తున్నప్పుడు పక్షులను కూడా వాడుకునేవారు. పక్షుల ద్వారా వర్తమానాలు మాత్రమే కాదు.. శత్రువుల సంబంధించిన స్థావరాలను కూడా గుర్తించేవారు. ఆ స్థావరాలను పక్షుల ద్వారానే నాశనం చేయించేవారు. అప్పట్లో ఆ కాలంలో ఆధునికమైన విమానాలు లేవు కాబట్టి రాజులు పక్షులను తమ యుద్ధ తంత్రాలుగా.. యుద్ధానికి ఉపయోగపడే వస్తువులుగా వాడేవారు.

**నేటి ఆధునిక కాలంలో**

నేటి ఆధునిక కాలంలో అత్యంత సామర్థ్యం ఉన్న విమానాలు.. డ్రోన్లు.. ఇంకా చెప్పాలంటే రకరకాల జెట్ లు యుద్ధాల్లో పాలుపంచుకుంటున్నాయి. అయితే ఈ కాలంలో కూడా పక్షులను యుద్ధ రీతులలో.. శత్రువుల స్థావరాలను కనుక్కోవడంలో ఉపయోగిస్తున్నారు. అయితే ఇందులో మన దేశం కూడా ఉంది. మన దేశానికి సంబంధించిన గూఢచారి వ్యవస్థ ఒక గద్దను ఏజెంట్ గా వాడుకుంటున్నది. సహజంగా గద్దలు గూఢచారులుగా వ్యవహరిస్తుంటాయి. వాటికి సరైన శిక్షణ ఇస్తే ఎలాంటి పని అయినా సరే చిటికెలో చేస్తాయి.

**దేశ సైనిక వ్యవస్థకు అండగా**

మన దేశ గూఢచారి వ్యవస్థ శిక్షణ ఇచ్చిన గద్ద పేరు అర్జున్. ఇది దేశ సైనిక వ్యవస్థకు అండగా ఉంటున్నది. శత్రువుల స్థావరాలపై కన్నేస్తుంది. శత్రువుల కదలికలను నిత్యం కనిపెడుతూనే ఉంటుంది. డ్రోన్లను గుర్తించి నిర్వీర్యం చేస్తుంది. దీనిని మనదేశ గూఢచారి వ్యవస్థ ఆకాశరాజు అని పిలుస్తోంది.

**శత్రువుల స్థావరాలను పసిగడుతూ**

ఇలాంటి గద్దలు మన దేశ గూఢచారి వ్యవస్థ వద్ద చాలా ఉన్నాయి. అయితే అందులో ఎలక్ట్రానిక్ సదుపాయాలు ఉన్న గద్ద మాత్రం అర్జున్ ఒక్కటే. ఇది సరిహద్దుల వెంబడి ప్రయాణిస్తూ ఉంటుంది. ఆకాశమార్గంలోనే శత్రువుల స్థావరాలను పసిగడుతూ ఉంటుంది. శత్రువులు వదిలిపెట్టే డ్రోన్ల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తుంది. మనదేశ గూఢచార వ్యవస్థకు చేరవేస్తూ ఉంటుంది. కొన్ని సందర్భాలలో వాటిని నిర్వీర్యం చేసి.. కూల్చివేస్తుంది. ముఖ్యంగా సరిహద్దుల్లో తీవ్రవాదులు చొరబాట్లకి ప్రవేశించినప్పుడు.. అర్జున్ పసిగడుతుంది.. ఎప్పటికప్పుడు సమాచారాన్ని సైన్యానికి చేరవేస్తుంది.

**(ఓకే తెలుగు, తెలంగాణ బ్యూరో)**

## 4 లక్షల లంచం..ఈ ఇన్ స్పెక్టర్

# ఏడుపులు.. పెడబొబ్బలు

**కేసులో పేరు తొలగించడానికి బిల్డర్ నుంచి ఆమ్యామ్యాలు**
**రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న లోకాయుక్త పోలీసులు**
**కర్ణాటకలో సంచలనం కలిగించిన ఘటన**

**అతడు ఒక పోలీసు అధికారి. జీతం నెలకు లక్ష పైచిలుకు ఉంటుంది. ప్రభుత్వం నుంచి ప్రయోజనాలు కూడా భారీగానే వస్తుంటాయి. ఆ స్థాయి హోదా ఉన్న వ్యక్తి లంచాలకు మరిగాడు. డబ్బులు వసూలు చేయడం ప్రారంభించాడు. లంచాల ద్వారా వస్తున్న డబ్బులు సరిపోక మరింత దోపిడీకి పాల్పడ్డాడు. ఇలా భారీగా వెనకేసుకున్నాడు. అతడి మీద అతనికి ఎప్పటినుంచో అనుమానం ఉంది. పైగా ఇతడు విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నాడు. ఖరీదైన బంగ్లాలు.. అంతకుమించి అనే స్థాయిలో ఇళ్ల స్థలాలు కలిగి ఉండి వైభోగాన్ని అనుభవిస్తున్నాడు. అయితే ఇతడి మీద పోలీసులకు కొద్దిరోజులుగా ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించిన తర్వాత చర్యలకు ఉపక్రమించారు.**



**లోకాయుక్త పోలీసుల అదుపులో ఇన్ స్పెక్టర్**

సదరు పోలీస్ అధికారి ఇటీవల ఒక బిల్డర్ నుంచి నాలుగు లక్షల లంచం తీసుకున్నాడు. దీనికి సంబంధించి ఆ బిల్డర్ పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు.. పోలీసులు అరెస్ట్ చేస్తుంటే సదరు అధికారి అరుపులు పెట్టాడు. కేకలు వేశాడు. కన్నీటి పర్యంతమయ్యాడు. అయినప్పటికీ పోలీసు అధికారులు ఊరుకోలేదు. అతడిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.

కర్ణాటక రాష్ట్రంలోని కెపి అగ్రహార పోలీస్ స్టేషన్‌లో ఈ సంఘటన జరిగింది. ఈ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ గా గోవిందరాజు పనిచేస్తున్నాడు. అతడు చామరాజుపేటలోని సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్స్‌లో ఉండగా పోలీసులు అరెస్ట్ చేశారు. ఒక మోసం కేసులో పేరు లేకుండా చేసింది మహమ్మద్ అక్బర్ అనే బిల్డర్ ఇన్‌స్పెక్టర్‌ని సంప్రదించాడు. దానికి అతడు ఐదు లక్షలు లంచం అడిగాడు. ఇందులో భాగంగా ఇటీవల నాలుగు లక్షలు ఇచ్చాడు. ఆ తర్వాత ఆ బిల్డర్ కర్ణాటక లోకాయుక్త పోలీసులకు సమాచారం అందించింది. దీంతో వారు పోలీసు అధికారిని పట్టుకున్నారు. పోలీసులు అరెస్ట్ చేస్తున్న సమయంలో సదరు ఇన్స్పెక్టర్ ఏడ్చాడు. తనను అరెస్ట్ చేయవద్దంటూ మొండికేశాడు. చివరికి పోలీసు అధికారులు అతడిని అదుపులోకి తీసుకుని న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు.

చైనాలో సుజో హు ప్రాంతంలో ఓ మహిళ కొన్ని సంవత్సరాల ఓ పాపకు జన్మనిచ్చింది. అయితే ఆ పాప మూడు సంవత్సరాల వయసులో తప్పిపోయింది. ఆ పాప కోసం అనేక చోట్ల తిరిగింది. ఎన్ని చోట్ల తిరిగినప్పటికీ ఆ పాప జాడ కనిపించలేదు. ఈ నేపథ్యంలో ఒక మగ బిడ్డను ఆమె దత్తత తీసుకుంది.

ఆ మగ బిడ్డను తన సొంత బిడ్డగా పెంచుకుంది. మగ బిడ్డను పెంచుకుంటున్నప్పటికీ.. తన సొంత బిడ్డ జ్ఞాపకాల నుంచి ఆమె దూరం కాలేదు. ఆ తర్వాత తన పెంపుడు కుమారుడు పెళ్లి వయసుకు వచ్చాడు. దీంతో అతనికి వివాహం చేయాలని ఆమె నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే సంబంధాలు చూడడం మొదలుపెట్టింది. ఒక సంబంధం నచ్చింది. ఆ అమ్మాయిని చూడగానే ఆ మహిళకు తెగ నచ్చింది. ఇదే క్రమంలో ఆమె చేతి వైపు చూసింది. చిన్నప్పుడు ఆ మహిళ బిడ్డ మణికట్టు మీద మచ్చ వుండేది. ఆ మచ్చ అమ్మాయికి కూడా ఉండడంతో ఒక్కసారిగా ఆ మహిళ షాక్ కు గురైంది. ఆ తర్వాత ఆ యువతికి సంబంధించిన వివరాలు తెలుసుకుంది. అంతేకాదు ఆమె అనుమానించినట్టుగానే.. ఆ బిడ్డను ఆ దంపతులు వీధిలో దొరికితే పెంచుకోవడం మొదలుపెట్టారు. అదే విషయాన్ని ఆ మహిళతో కూడా చెప్పారు. దీంతో ఆ మహిళ తనకు, ఆ యువతికి డిఎన్ఏ పరీక్షలు నిర్వహించింది.. ఆ మహిళ కోరుకున్నట్టుగానే ఇద్దరి డిఎన్ఏ సరిపోలింది.

ఇన్ని సంవత్సరాలపాటు తప్పిపోయింది అనుకున్న తన బిడ్డ చివరికి తన దగ్గరకే వచ్చింది. అయితే ఆ పెళ్లి విషయంలో మాత్రం ఆ మహిళ ఒక రకమైన గందరగోళానికి గురైంది. ఎందుకంటే దత్త పుత్రుడికి.. పెంచుకున్న కుమార్తెకు వివాహం చేయడం సరికాదని ఆమెకు అనిపించింది. అయితే చుట్టుపక్కల బంధువులు ఆమెకు సర్ది చెప్పారు. " నువ్వు పెంచుకున్నది దత్త కుమారుడిని. అతడు నువ్వు కన్న కొడుకు కాదు. అలాంటప్పుడు ఎటువంటి ఇబ్బంది లేకుండా పెళ్లి చేయవచ్చని" ఆ బంధువులు ఆమెకు సూచించారు.. దీంతో ఘనంగా వారిద్దరికీ పెళ్లి చేసింది. పెంచుకున్న కుమారుడు అల్లుడయ్యాడు. కోడలు అవుతుందనుకున్న యువతి కుమార్తె అయింది. దీనినే విధిరాత అంటారేమో. ఈ సంఘటన కాస్త సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చింది.

**(ఓకే తెలుగు, తెలంగాణ బ్యూరో)**



## కొడుకు అల్లుడయ్యాడు..

# పరిచయం లేని అమ్మాయి కూతురైంది!

అల్లారుముద్దుగా పెంచుకుంటున్న కుమార్తె పెద్దదవుతుంది. ఆమెకు పెళ్లి చేయాలని తల్లిదండ్రులు అనుకుంటారు. ఒక అబ్బాయిని చూసి సంబంధం ఖాయం చేస్తారు. ఈలోగా అతడి వివరాలు తెలుసుకుంటే.. చిన్నప్పుడు తప్పిపోయిన కొడుకు అని తెలుస్తుంది. ఆ తర్వాత ఇన్ని రోజులు తాము పెంచిన కూతురు తమ రక్తం పంచుకుని పుట్టిన బిడ్డ కాదు కాబట్టి.. ఆమెనే కోడలిగా భావిస్తారు. తప్పిపోయిన తన కొడుకు కు ఇచ్చి పెళ్లి చేస్తారు. ఇదంతా చదువుతుంటే వెనకటి కాలంలో సినిమాలు గుర్తుకొస్తున్నాయి కదా. వాస్తవానికి ఇలాంటి సన్నివేశాలు రీల్ లైఫ్ లో తప్ప.. రియల్ లైఫ్ లో చోటు చేసుకోవడం దాదాపు అసాధ్యం. అయితే ఇటువంటి సంఘటన ఒకటి జరిగింది. అది కాస్త మీడియాలో విస్తృతంగా సర్కులేట్ అవుతోంది. అంతేకాదు విధిరాతను ఎవరూ తప్పించలేరని మరోసారి రూఢీ అవుతోంది.

## ఉపగ్రహాలతో

# మస్క్ వ్యాపారం

టెస్లా నుంచి మొదలుపెడితే స్టార్ లింక్ వరకు మస్క్ చేయని వ్యాపారం అంటూ లేదు. ఫలితంగా ప్రపంచంలోనే శ్రీమంతుడిగా మస్క్ పేరు తెచ్చుకున్నాడు. ఇంతటితోనే మస్క్ ఆగడం లేదు. అంతకుమించి అనే స్థాయిలో వ్యాపారాలను చేయబోతున్నాడు. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సరికొత్త వ్యాపారానికి శ్రీకారం చుట్టాడు మస్క్. స్పేస్ ఎక్స్ ద్వారా సరికొత్త చరిత్రకు నాంది పలకడానికి అతడు కంకణం కట్టుకున్నాడు. అంతరిక్షంలో ఏకంగా 10 లక్షల ఉపగ్రహాలతో ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ ను నిర్మించడానికి మస్క్ సంకల్పం పెట్టుకున్నాడు. నిరంతర సౌరశక్తి.. లేజర్ టెక్నాలజీ ద్వారా ఈ వ్యవస్థ పని చేస్తూ ఉంటుంది. తద్వారా ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యం పెరుగుతుంది. ఈ సెంటర్ గనుక అందుబాటులోకి వస్తే భూమిపై పెద్దగా ఖర్చు లేకుండానే డేటా ప్రాసెసింగ్ చేయవచ్చు. కష్టమైన పనులను కూడా మరింత ఎక్కువ వేగంతో చేయవచ్చు..

**(ఓకే తెలుగు, తెలంగాణ బ్యూరో)**

# యుఫోరియా ఫుల్ మూవీ రివ్యూ...




గత కొద్ది రోజుల నుంచి తెలుగు సినిమా ఇండస్ట్రీలో వచ్చే ప్రతి సినిమా ప్రేక్షకులను విపరీతంగా అలరిస్తుంది. కారణమేంటంటే మన వాళ్ళు కొత్త కాన్సెప్ట్ లతో సినిమాలు చేస్తూ తెలుగు సినిమా స్థాయిని పెంచుతున్నారు. ఇక గతంలో టాప్ డైరెక్టర్ గా మంచి గుర్తింపును సంపాదించుకున్న గుణశేఖర్ భారీ బడ్జెట్ సినిమాలను చేస్తాడు అనే పేరైతే ఉంది. చిరంజీవి, మహేష్ బాబు లకు సూపర్ హిట్లు ఇచ్చిన ఘనత తనకే దక్కుతోంది. ప్రస్తుతం ఆయన యూత్ కి ఒక మెసేజ్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో 'యుఫోరియా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. అయితే ఈ సినిమా ఈ రోజు రిలీజ్ అయింది. ఈ మూవీ ఎలా ఉంది. సగటు ప్రేక్షకులను మెప్పించిందా? లేదా అనే విషయాలను మనం ఒకసారి తెలుసుకుందాం...

**కథ :** చైత్ర (సారా అర్జున్) చిన్నప్పటి నుంచి చదువుల్లో టాపర్...ఎప్పటికైనా ఐఏఎస్ ఆఫీసర్ అవ్వాలనేది ఆమె కల...దానికి తగ్గట్టుగానే చాలా ఎక్కువ సేపు చదువుతుంటుంది...అనుకోకుండా ఒకరోజు తన ఫ్రెండ్ తో కలిసి ఒక పబ్ కి వెళ్తుంది...ఇక అక్కడ తాగిన మైకంలో ఉన్న వికాస్ (విఘ్నేష్ గవిరెడ్డి) కి చైత్ర మీద కన్ను పడుతుంది. ఎలాగైనా తనని ఏదో ఒకటి చేయాలని నిర్ణయించుకుంటాడు. ఇక తనతో మాటా మాటా కలిపి ఆ పబ్ నుంచి బయటికి వెళ్దాం అని చెబుతాడు... చైత్ర తనని ఫ్రెండ్ గా భావించి తనతో పాటు వెళ్తుంది... వెళ్ళిన తర్వాత ఏం జరిగింది.? చైత్ర తన ఐ ఏ ఎస్ అవ్వాలనుకున్నా తన లక్ష్యాన్నీ చేరుకుందా? లేదా అనేది తెలియాలంటే మీరు ఈ సినిమా చూడాల్సిందే...

**విశ్లేషణ :** గుణశేఖర్ ఈ సినిమాని యూత్ ఫుల్ కంటెంట్ గా తెరకెక్కించాడు. తాగిన మత్తులో యూత్ ఎలాంటి చెడు దారులు ఎంచుకుంటున్నారు. దానివల్ల వాళ్ళ కెరియర్లు ఎలా నాశనం అవుతున్నాయి అనే పాయింట్ ను ఈ సినిమాలో చక్కగా చూపించారు. మొదటి నుంచి కూడా యూత్ ను టార్గెట్ చేస్తూనే ఈ సినిమా స్టార్ట్ అవుతుంది. దర్శకుడు ప్రతి విషయంలో తనకున్న మెచ్యూరిటీని చూపించాడు... ఫస్టాఫ్ లో యూత్ ఎందుకు చెడిపోతున్నారు. వాళ్ళు చెడు అలవాట్లకు ఎలా కనెక్ట్ అవుతున్నారు అనేది చాలా క్లియర్ గా చూపించాడు. ఆ తర్వాత సినిమాలోని అసలు ప్రాబ్లం లోకి తీసుకెళ్లాడు... ఈ ఎంటైర్ సినిమాలో ఐఏఎస్ అవ్వాలనుకున్న చైత్ర కి జరిగిన అన్యాయాన్ని చాలా చక్కగా వివరించాడు. ఫస్టాఫ్ మొత్తం ఎక్కడా బోరింగ్ లేకుండా చాలా ఎంగేజింగ్ తీసుకెళ్లాడు. సెకండాఫ్ సమాజాన్ని మేలుకొలుపే డైలాగులను సైతం అతను చెప్పించాడు. ముఖ్యంగా కోర్టు సన్నివేశం అయితే అద్భుతంగా ఉంటుంది. క్లైమాక్స్ ఈ మధ్యకాలంలో ఏ సినిమాలో రానట్టుగా చాలా కొత్తగా ప్లాన్ చేశారు. ప్రతి డైలాగు యూత్ కి బాగా కనెక్ట్ అవుతుంది. నిజానికి పేరెంట్స్ వాళ్ళ పిల్లల్ని ఎలా పెంచుతున్నారు. పేరెంట్స్ పాయింట్ ఆఫ్ వ్యూలో తీసి చూపించారు. తద్వారా పేరెంట్స్ కూడా ఈ సినిమాని చూసి వాళ్ళ పిల్లల పట్ల ఎలాంటి బాధ్యత యుతంగా వ్యవహరిస్తున్నారు అనేది తెలుసుకోవాలి...ఎమోషనల్ సన్నివేశాల్లో కాలభైరవ ఇచ్చిన బ్యాక్గ్రౌండ్ స్కోర్ కూడా సినిమాకి బాగా ప్లస్ అయింది. భూమిక యాక్టింగ్ బాగుంది. చాలా రోజుల తర్వాత భూమిక ఒక ఫుల్ లెంత్ క్యారెక్టర్లో నటించి ప్రేక్షకులందరిని ఎంగేజ్ చేయగలిగింది. ఇక గౌతమ్ మీనన్ పోలీస్ ఆఫీసర్ గా ప్రేక్షకులందరిని మెప్పించగలిగాడు... మొత్తానికైతే ఈ సినిమా ఒక టైం పాస్ సినిమా గా కాకుండా ఈ సినిమాను చూసి ఎంజాయ్ చేయగలుగుతారు. అలాగే పేరెంట్స్ తమ నిత్య జీవితంలో వాళ్ళ పిల్లల విషయంలో ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు అనేది కూడా వాళ్లకు తెలుస్తుంది. ఇక యూత్ సైతం మనం ఎలాంటి మార్గంలో వెళ్తున్నాం, మనం పెట్టుకున్న గోల్స్ ఏంటి మనం నడుస్తున్న మార్గం ఏంటి అనేది కూడా చూపించారు...ఇక సినిమాటోగ్రఫీ విషయంలో కూడా దర్శకుడు చాలా వరకు కీ రోల్ తీసుకున్నాడు. ప్రతి షాట్ ని తనకు అనుకూలంగా తీయించుకొని ఈ జనరేషన్లో ఉన్న దర్శకులకు ఏమాత్రం తీసిపోనని తన టాలెంట్ ను చూపించాడు... ఒక సెన్సిటివ్ ఇష్యూను స్క్రీన్ మీద చెప్పినప్పుడు దానికి ఏమాత్రం కొంచెం బ్యాలెన్స్ తప్పిన కూడా చాలా వరకు విమర్శలను ఎదుర్కొనే పరిస్థితి ఉంటుంది. కానీ గుణశేఖర్ మాత్రం ఎక్కడ ఎలాంటి పొరపాట్లు లేకుండా చాలా చక్కగా సినిమాని స్క్రీన్ మీద ప్రజెంట్ చేశారు...

**ఆర్టిస్టుల పర్ఫామెన్స్**

భూమిక మదర్ క్యారెక్టర్ లో నటించి ఇప్పుడున్న పేరెంట్స్ ఎలాంటి స్ట్రగుల్ ని ఎదుర్కొంటున్నారు అనేది చాలా కళ్ళకు కట్టినట్టుగా చూపించారు... ఆమె ఆ క్యారెక్టర్ లో నటించడం కాదు జీవించిందనే చెప్పాలి... ఈ మధ్యకాలంలో ఆమె క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా కొన్ని సినిమాల్లో నటించినప్పటికి ఆమెకు ఇలాంటి రోల్ ఎప్పుడూ రాలేదు. ఆమె పాత్రకి ఇంపార్టెన్స్ ఉండటమే కాకుండా అది చాలా ఎఫెక్టివ్ గా ఉండడంతో ఆమె కూడా తన నటన చేయాలని బయటకు తీసి మరి యాక్టింగ్ చేసింది...

ఇక గౌతమ్ మీనన్ సైతం చాలా డిఫరెంట్ ప్రయత్నమైతే చేశాడు. ఇప్పటివరకు ఆయన చేసిన సినిమాల్లో డీసెంట్ యాక్టింగ్ ని కనబరిచినప్పటికి ఈ సినిమాలో అంతకుమించిన పర్ఫామెన్స్ ఇచ్చాడు... అందుకే సారా అర్జున్ సైతం చైత్ర క్యారెక్టర్ లో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఒక అన్యాయం జరిగిన యువతి ఎలా ఉండాలి. తన హక్కుల కోసం ఎలాంటి పోరాటం చేయాలి. ఆడవాళ్లు ఎప్పుడు వీక్ కాదు చాలా స్ట్రాంగ్ అనే ఒక పాత్రని తను పెర్ఫార్మ్ చేయడం నిజంగా చాలా గొప్ప విషయం. ఇక మెయిన్ లీడ్ లో చేసిన నటులు కూడా బాగా చేశారు. ముఖ్యంగా విఘ్నేష్ పాత్ర కూడా ఈ సినిమాకి చాలా బాగా హెల్ప్ అయింది...

**టెక్నికల్ అంశాలు**

కాలభైరవ మ్యూజిక్ బాగుంది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ విషయంలో కూడా ఆయన స్పెషల్ కేర్ తీసుకున్నాడు. గతంలో వచ్చిన కొన్ని సినిమాలతో అతను చాలా వరకు వెనుకబడిపోయారు. కానీ ఈ సినిమాలో ఆయన ఇచ్చిన మ్యూజిక్ చాలా బాగుంది ప్రేక్షకులను ఆకట్టుకుంది...సినిమాటోగ్రాఫర్ సెలెక్టెడ్ షాట్స్ తో అదరగొట్టాడు...ఎక్కడ కూడా హంగులు ఆర్భాటాలు లేకుండా తీశారు... ఎడిటింగ్ వర్క్ కూడా బాగుంది... ప్రొడక్షన్ వాల్యూస్ ఉన్నంతలో పెర్ఫెక్ట్ గా సెట్ అయ్యాయి...

**రేటింగ్ : 3/5**

**ఫైనల్ థాట్ : యూత్, పేరెంట్స్ తప్పకుండా చూడాల్సిన సినిమా...**

# రామ్ చరణ్ భార్య ఉపాసన డెలివరీకి హాస్పిటల్ బిల్ ఎంతంటే..

మెగా పవర్ స్టార్ గా తనకంటూ ఒక ఐడెంటిటిని సంపాదించుకున్న నటుడు రామ్ చరణ్...తండ్రికి తగ్గ తనయుడిగా ఎదగడమే కాకుండా ప్రస్తుతం ఉన్న స్టార్ హీరోలు అందరికి పోటీని ఇచ్చే స్థాయిలో తాను ఉండటం ప్రతి ఒక్కరిని ఆనందపడేలా చేస్తుంది. ఇక మెగా ఫ్యామిలీ నుంచి ఎంతమంది హీరోలు ఉన్నప్పటికి రామ్ చరణ్ కి ఉన్న గుర్తింపు నెక్స్ట్ లెవల్ అనే చెప్పాలి. ఇప్పటివరకు ఆయన సాధించిన విజయాలు అతన్ని ఇండియాలో టాప్ లెవెల్లో నిల్చోబెట్టాయి. ఇకమీదట రాబోతున్న సినిమాలతో ఆయన పాన్ వరల్డ్ లోకి ఎంట్రీ ఇచ్చి అక్కడ సైతం తన సత్తా చాటుకోవాలనే ప్రయత్నం చేస్తున్నాడు...ఇక రీసెంట్ గా తనకు కవల పిల్లలు జన్మించడంతో రామ్ చరణ్ ఫుల్ ఖుషి అవుతున్నాడు. ఇంతకు ముందే క్లీంకార అనే ఆడపిల్ల




జన్మించింది. ఇప్పుడు ఇద్దరు కవల పిల్లలు పుట్టడంతో ప్రస్తుతం రామ్ చరణ్ ముగ్గురు పిల్లలకు తండ్రయ్యాడు. ఇక ఇది ఏమైనా కూడా తన భార్య అయిన ఉపాసన రామ్ చరణ్ విషయంలో ప్రతిదీ పర్ఫెక్ట్ గా చూసుకుంటుంది. అందువల్లే వీళ్లిద్దరు నిజంగా చాలా సంవత్సరాల నుంచి కలిసి మెలిసి ఉండటం విశేషం...

ప్రస్తుతం ఇండస్ట్రీ లో ఉన్న కొంత మంది హీరోలు పెళ్లి చేసుకునే విడాకులు తీసుకుంటున్నారు. ఇలాంటి క్రమంలో రామ్ చరణ్ మాత్రం పెళ్లై ఇన్ని సంవత్సరాలు అవుతున్నప్పటికి ఉపాసన తో ఎలాంటి గొడవలు లేకుండా చాలా అన్యోన్య మైన దాంపత్య జీవితాన్ని గడుపుతూ ఉండడం విశేషం...

ఇక రీసెంట్ గా ఉపాసన ఇద్దరు కవల పిల్లలకు జన్మనివ్వడంతో మెగా అభిమానుల్లో ఆనంద వాతావరణం అయితే నెలకొంది. కారణం ఏంటి అంటే అందులో ఒకరు ఆడపిల్ల కాగా, మరొకరు అబ్బాయి కావడం విశేషం... ఇక ఉపాసన పండంటి ఇద్దరు పిల్లలకు జన్మించినందుకు గాను హాస్పిటల్ బిల్ ఎంత అయింది అనే విషయాలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. నిజానికి ఉపాసన అపోలో హాస్పిటల్ లోనే పిల్లలకు

# అలయా ఎఫ్ గ్లామర్ షో..

**బాలీవుడ్ యువ నటి అలయా ఎఫ్ మరోసారి తన గ్లామర్‌తో ఆకట్టుకుంది. ఇటీవల ఆమె షేర్ చేసిన మిర్రర్ సెల్ఫీ ఫొటోషూట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మెరూన్ కలర్ స్ట్రాప్‌లెస్ కార్సెట్ గౌన్‌లో అలయా స్టైలిష్ లుక్‌లో కనిపించింది. వేవీ హెయిర్, బోల్డ్ మేకప్ ఆమె లుక్‌కు మరింత ఆకర్షణ తీసుకొచ్చాయి. వాలెంటైన్స్ సందర్భంగా చేసిన ఈ ఫొటోషూట్ అభిమానుల నుంచి మంచి స్పందన పొందుతోంది.**



## కాపులతో

# జగన్ రాజకీయం

## అంబటి ఎపిసోడ్ లో అదే వ్యూహం



(ఒకే తెలుగున్యూస్)

ఏపీలో పొలిటికల్ హీట్ నెలకొంది. ముఖ్యంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు అరెస్టు తరువాత అనేక రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా కాపుల అంశం తెరపైకి వచ్చింది. అంబటి రాంబాబు కాపు కావడం వల్లే కేసులతోపాటు అరెస్టులు చేశారంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేయడం మొదలుపెట్టింది. అయితే వైసిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాపులను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయడం కొత్త కాదు. గతంలో కూడా ఇదే జరిగింది. ముద్రగడ పద్మనాభం కాపు రిజర్వేషన్ ఉద్యమాన్ని అడ్డంగా పెట్టుకుని లబ్ధి పొందింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు అంబటి రాంబాబు అరెస్టుతో రాష్ట్రవ్యాప్తంగా అల్లర్లు చేయాలని భావిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పుడు కూడా ముద్రగడ పద్మనాభంను మరోసారి ప్రయోగించారు. అయితే దానిని తప్పుపడుతున్నారు ముద్రగడ కుమార్తె క్రాంతి. తన తండ్రిని రాజకీయంగా బలి పశువు చేయాలని చూస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు రెడ్లను, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాపులను రాజకీయంగా వాడుకోవడం జగన్మోహన్ రెడ్డికి అలవాటైన విద్యగా ఆమె పేర్కొనడం విశేషం.





### ముద్రగడ పావుగా..

వైసిపి ఐదేళ్ల కాలంలో కాపులకు ప్రత్యేక పథకాలు కానీ వర్తింప చేయలేదు. మరోవైపు వైసీపీకి లబ్ధి చేకూర్చారు అన్న ముద్రగడ పద్మనాభంకు కూడా ఎటువంటి పదవులు ఇవ్వలేదు. రాజకీయ ప్రయోజనం కల్పించలేదు. అయితే జనసేనలోకి ముద్రగడ వెళ్లేందుకు ప్రయత్నాలు చేశారు. పవన్ కళ్యాణ్ నుంచి సానుకూలత రాకపోవడంతో మనస్థాపానికి గురయ్యారు. అప్పటికప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. దానినే గుర్తు చేస్తున్నారు ముద్రగడ కుమార్తె క్రాంతి. జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాపులను వాడుకోవడం ఆనవాయితీగా వస్తోందని.. మరోసారి తన తండ్రి ముద్రగడను రాజకీయ పావుగా వాడుకుంటున్నారని ఆమె విమర్శలు చేస్తున్నారు. అయితే అధికారంలో ఉన్నప్పుడు రెడ్లకు ప్రాధాన్యమిస్తున్నారు. అధికారం కోల్పోయిన తర్వాత అదే అధికారం కోసం కాపులను పావుగా వాడుకుంటున్నారు అన్నది ఆమె ఆరోపణ. కాపుల్లో కూడా ఇటువంటి అనుమానాలు జగన్మోహన్ రెడ్డి పట్ల ఉన్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

### అప్పట్లో రిజర్వేషన్ ఉద్యమం..

2014లో తెలుగుదేశం అధికారంలోకి వచ్చింది. ఆ ఎన్నికల్లో కాపులకు రిజర్వేషన్లు కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ముద్రగడ పద్మనాభం ఒక ఉద్యమాన్ని ప్రారంభించారు. ఆ ఉద్యమం విధ్వంసకర ఘటనకు దారితీసింది. తుని రైలు దహనం జరిగింది. అయితే అప్పటి టిడిపి ప్రభుత్వం పట్ల కాపులలో ద్వేషం పెంచేందుకు ఆ ఘటన దోహదపడింది. పరోక్షంగా ఆ ఉద్యమం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసమేనని అప్పట్లో ప్రచారం నడిచింది. అప్పట్లో చంద్రబాబు సర్కార్ కాపులకు ఐదు శాతం ఈ బీసీ కోటా కింద రిజర్వేషన్లు కల్పించింది. అయితే జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఐదు శాతాన్ని రద్దు చేశారు. ముద్రగడ పద్మనాభం సైతం కాపు రిజర్వేషన్ ఉద్యమాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.

# రాజ్యసభకు చిరంజీవి?



## వారిద్దరి కీలక భేటీ అందుకే!

(ఒకే తెలుగున్యూస్)

ఏపీలోరాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. కూటమి 20 నెలల పాలన పూర్తి చేసుకుంది. ప్రజల్లో ఒక రకమైన సంతృప్తి కనిపిస్తోంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో దూకుడుగా వ్యవహరిస్తోంది. అయితే టిడిపి శ్రేణులు గట్టిగానే ఢీకొడుతున్నాయి. వారితో పోల్చుకుంటే జనసేన నేతలు స్పందించడం లేదు. దీనిపైనే చర్చ నడుస్తుండగా పార్టీ శ్రేణులకు గట్టి సంకేతాలు పంపారు పవన్ కళ్యాణ్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గట్టిగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఇటువంటి పరిస్థితుల్లో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. వారిద్దరి మధ్య కీలక రాజకీయ చర్చలు జరిగాయి. లడ్డూ వివాదం నేపథ్యంలో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో అనుసరించాల్సిన అంశాలపై వారిద్దరి మధ్య చర్చ సాగింది. సహజంగానే ఇద్దరు నేతల ఏకాంత భేటీ అంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గురించి అయి ఉంటుంది. మరోవైపు ఇటీవల పవన్ ఢిల్లీ వెళ్లి వచ్చారు. దీంతో ఇద్దరి భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది.


### ఆ వివాదం పై చర్చ..

తిరుమల లడ్డూ తయారీకి సంబంధించి వాడిన నెయ్యిలో వైసిపి హయాంలో జంతు కొవ్వు కలిసిందన్నది ప్రధాన ఆరోపణ. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం గత కొద్ది నెలలుగా విచారణ చేపట్టింది. ఇటీవల కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. మరోవైపు సిబిఐ ల్యాబ్ నిర్ధారణ అంటూ ఒక విషయం బయటపడింది. ఆ నెయ్యిలో జంతు కొవ్వు కలపలేదన్నది ఒక వాదన. వాడినది మాత్రం ఆవు పాలతో తయారు చేసిన నెయ్యి కాదని.. కొన్ని రసాయనాల మిశ్రమాలతో తయారు చేసింది అంటూ మరో వాదన. ఈ విషయంలో అధికార విపక్షాల మధ్య గట్టి ఫైట్ నడుస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఫ్లెక్సీలు వెలిసాయి. దానికి వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాప ప్రక్షాళన యాత్ర చేపట్టింది. అందులో భాగంగా మాజీమంత్రి అంబటి రాంబాబును టిడిపి శ్రేణులు అడ్డగించాయి. ఈ క్రమంలో ఆయన సీఎం చంద్రబాబుపై బూతు వ్యాఖ్యలు చేశారు. ఆయన అరెస్టు జరిగింది. ఈరోజు అంబటి కుటుంబ సభ్యులను జగన్మోహన్ రెడ్డి పరామర్శించారు. అయితే ఈ ఎపిసోడ్ నేపథ్యంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.

### ఢిల్లీకి అందుకే?

అయితే ఇటీవల ఢిల్లీ వెళ్లి వచ్చారు పవన్ కళ్యాణ్.హోం శాఖ మంత్రి అమిత్ షాను కలవడం మాత్రం కొత్త చర్చకు దారితీసింది. రాజ్యసభ పదవి కోసమే పవన్ ఢిల్లీ వెళ్లారని ప్రచారం జరిగింది. ఈ ఏడాది జూన్లో ఏపీ నుంచి నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. గతంలో నాలుగు రాజ్యసభ పదవులకు గాను.. బిజెపి, టిడిపి రెండు పదవులు చొప్పున తీసుకున్నాయి. జనసేనకు రాజ్యసభలో ఇంతవరకు ప్రాతినిధ్యం లేదు. అందుకే ఈసారి తమకు చాన్స్ ఇవ్వాలని కోరేందుకు పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లినట్లు ఒక ప్రచారం అయితే మాత్రం జరిగింది.






# ఏపీలో గెలుపు ఆ పార్టీదే

## సంచలన సర్వే!

(ఓకే తెలుగున్యూస్)

ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతోంది. మరో నాలుగు నెలల్లో రెండేళ్ల పాలన పూర్తి కానుంది. ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి ఫలాలు అందిస్తున్నామని కూటమి చెబుతోంది. కానీ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత పెరిగిందని.. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇదే విజయమని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇటువంటి తరుణంలో ఏపీలో ప్రజల మూడ్ ఎలా ఉంది అని ఒక సర్వే తేల్చింది. ఎప్పటికీ ఇప్పుడు ఎన్నికలు జరిగితే ఎవరు గెలుస్తారు? అనే దానిపై పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా ఇండియా టుడే సి ఓటర్ సర్వే చేసింది. వాటి ఫలితాలను వెల్లడించింది. అయితే ఈ ఫలితాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఓటు షేర్ ప్రకటించడం విశేషం. జాతీయస్థాయిలో అన్ని రాష్ట్రాల్లోనూ ఈ సర్వే కొనసాగింది. కానీ ఏపీలో మాత్రం ఆసక్తికర ఫలితాలను ప్రకటించింది.

**టిడిపి కూటమి ఘనవిజయం..**

ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటుతోంది. జూన్ నాటికి రెండేళ్లు పూర్తి కానుంది. ఇటువంటి తరుణంలో ఇండియా టుడే సి ఓటర్ మూడ్ ఆఫ్ ద నేషన్ పేరుతో ఓ సర్వే నిర్వహించింది. ఏపీలో ఎప్పటికీ ఇప్పుడు ఎన్నికలు జరిగితే ఏ పార్టీ గెలుస్తుందని అంచనాలతో సర్వే ఫలితాలను విడుదల చేసింది. ఇప్పటికి ఇప్పుడు ఎన్నికలు జరిగితే ఏపీలో టిడిపి నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధిస్తుందని ఈ సర్వే తేల్చింది. మొన్నటి ఎన్నికల్లో 53% ఓట్లను టిడిపి కూటమి దక్కించుకుంది. అయితే మరో రెండు శాతం ఓట్లను మెరుగుపరుచుకొని 55% ఓట్లు సాధిస్తుందని సర్వే తేల్చడం విశేషం. ఎంపీ సీట్ల విషయానికి వస్తే కూటమికి 22 నుంచి 24 సీట్లు వస్తాయని అంచనా వేసింది. వైసిపి ఓటు శాతం మాత్రం 40 నుంచి 39 శాతానికి పడిపోనుంది. ఆ పార్టీకి ఒకటి నుంచి మూడు మూడు ఎంపీ సీట్లు మాత్రమే వస్తాయని ఈ సర్వే తేల్చి చెప్పింది. కాంగ్రెస్ తో పాటు ఇతరులు కలిపి ఓ 6% ఓట్లు దక్కించుకుంటారని అంచనా వేస్తోంది.

**కూటమికే ఛాన్స్..**

ఈ తాజా సర్వే తో ఏపీ ప్రజలు కూటమి ప్రభుత్వం పట్ల సంతృప్తిగా ఉన్నారని స్పష్టమవుతోంది. మొన్నటి ఎన్నికల్లో ఏపీలో టీడీపీ కూటమి ఘనవిజయం సాధించింది. 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను 164 స్థానాల్లో జయభేరి మోగించింది. పార్లమెంటు సీట్ల విషయానికి వస్తే 25 కు గాను 21చోట్ల కూటమి అభ్యర్థులు గెలిచారు. తెలుగుదేశం పార్టీ 16 చోట్ల, బిజెపి మూడు చోట్ల, జనసేన రెండు చోట్ల విజయం సాధించాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాలుగు పార్లమెంట్ స్థానాలకు పరిమితం అయింది. అయితే తాజా సర్వే తో ఓట్ల శాతాన్ని పెంచుకుంది కూటమి. సీట్ల పరంగా కూడా 24 ఎంపీ స్థానాలను కైవసం చేసుకునే ఛాన్స్ కనిపిస్తోంది. మొత్తానికి అయితే ఈ తాజా సర్వే కూటమిలో ఆనందం నింపగా.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మాత్రం ఆందోళన రేపింది.

# ఏపీకి బిల్ గేట్స్


(ఓకే తెలుగున్యూస్)

ఎక్కడైనా ప్రపంచ దిగ్గజ ప్రముఖులను పాలకులు కలుస్తుంటారు. కానీ ఇప్పుడు ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఏపీకి వస్తున్నారు. ఆయనను కలిసేందుకు అమెరికా వెళ్ళాలి కానీ.. ఇప్పుడు ఆయనే వస్తుండడం నిజంగా విశేషమే. ఈనెల 16న బిల్ గేట్స్ అమరావతికి వస్తున్నట్లు సమాచారం. ఏపీ సీఎం చంద్రబాబుతో ఆయన ప్రత్యేకంగా భేటీ అవుతారు. పలు కీలక అంశాలపై వారిద్దరూ సమీక్షిస్తారని తెలుస్తోంది. ప్రధానంగా విద్య, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణకు సంబంధించి ఏఐ టెక్నాలజీని అందించేందుకు ఇప్పటికే బిల్ గేట్స్ సంస్థ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. దాని గురించి చర్చించేందుకు బిల్ గేట్స్ ఇప్పుడు ఏపీకి వస్తున్నట్లు సమాచారం.

**కీలక చర్చలు..**

ఏపీ ప్రభుత్వం ఇప్పటికే చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్టును అమలు చేస్తోంది. రాష్ట్రంలో డిజిటల్ హెల్త్ రికార్డులను బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారంతో తయారు చేయనున్నారు.మరోవైపు అమరావతి రాజధాని లో క్వాంటం వ్యాలీలో పెట్టుబడులపై కూడా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఏపీ ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో పాటు క్వాంటం వ్యాలీకి అత్యంత ప్రాధాన్యమిస్తోంది. ఆ రెండు అంశాలలో బిల్ గేట్స్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే అవకాశం ఉంది.

**పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో**



ఉమ్మడి రాష్ట్రానికి చంద్రబాబు 1995లో ముఖ్యమంత్రి అయ్యారు. ఆ సమయంలో బిల్ గేట్స్ ను కలిసేందుకు వెళ్లారు. అతి కష్టం మీద ఆయన అపాయింట్మెంట్ లభించింది. అది కూడా స్వల్ప వ్యవధి మాత్రమే. ఆ సమయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు చంద్రబాబు. దానికి ముగ్ధుడయ్యారు బిల్ గేట్స్. అప్పటినుంచి చంద్రబాబును అభిమానించే వ్యక్తిగా మారిపోయారు బిల్ గేట్స్.

# గ్లోబల్ నాయకుడిగా లోకేష్

## జాతీయ యువనేతల్లో అగ్రస్థానం

**నారా లోకేష్.. పరిచయం అక్కర్లేని పేరు అది. చంద్రబాబు కుమారుడిగా సుపరిచితం. అయితే అదే ఆయనకు ఇబ్బందికరంగా మారింది. చంద్రబాబును విభేదించేవారు, ఆయన రాజకీయ ప్రత్యర్థులు, రాజకీయ శత్రువులకు లోకేష్ టార్గెట్ అయ్యారు. వ్యక్తిత్వ హననానికి బాధితుడిగా మారారు. అయితే ఒక విధంగా ఆ బాధలను తట్టుకొని తనను తాను ఆవిష్కరించుకున్నారు లోకేష్. ఇప్పుడు దేశంలోనే యువనేతల్లో ఒకరిగా లోకేష్ గుర్తించబడుతున్నారు. ఆయన ఇప్పుడు ఢిల్లీ వెళుతుంటే మీడియా ఫోకస్ అంతా అతడి పైనే. పార్టీలకు అతీతంగా యువ నేతలు లోకేష్ ను కలిసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఒక్క రాజకీయాలకే పరిమితం కావడం లేదు. దేశానికి సంబంధించిన పలు అంశాలపై లోకేష్ మేధోమధనం చేస్తుండడం విశేషం. తాజాగా ఢిల్లీ పర్యటనలో ఉన్న నారా లోకేష్ తో తేజస్వి సూర్య సహా అనేకమంది యువ ఎంపీలు భేటీ కావడం గుర్తించాల్సిన విషయం. అయితే ఆ విషయాన్ని నారా లోకేష్ వెల్లడించలేదు. తమ సమావేశం గురించి తేజస్వి సూర్యనే చెప్పారు.**



(ఓకే తెలుగున్యూస్)

జాతీయస్థాయిలో యువ నేతల్లో ఎక్కువగా క్రేజీ ఉన్న నాయకుడిగా లోకేష్ మారారు. తమిళనాడు నుంచి బీహార్ వరకు మిత్రపక్షాల తరుపున ప్రచారానికి ఆయన వెళ్తున్నారు. బిజెపి పెద్దలు సైతం అత్యంత ప్రాధాన్యమిస్తున్నారు. జాతీయ స్థాయిలో పెరుగుతున్న నారా లోకేష్ ఇమేజ్ పై బలమైన చర్చ కూడా నడుస్తోంది. లోకేష్ కేవలం ఢిల్లీ పర్యటనలు రాజకీయాల కోసమే కాదు. దేశ భవిష్యత్ పై చర్చించేందుకు కూడా అన్నట్టు ఉంది పరిస్థితి. పార్టీల సరిహద్దుల దాటి యువ ఎంపీలతో ఆయన సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. లోకేష్ కేవలం రాజకీయ నేత మాత్రమే కాదు. టెక్నాలజీతో పాటు అడ్మినిస్ట్రేషన్ పై కూడా ఆయనకు మంచి పట్టు ఉంది. స్టాన్ ఫోర్ట్ వంటి ప్రతిష్టాత్మక యూనివర్సిటీలో చదువుకున్న అనుభవం ఇప్పుడు అక్కరకు వస్తోంది. ఏపీ మంత్రిగా ఆయన సాధించిన ఫలితాలు జాతీయస్థాయిలో ఇప్పుడు హాట్ టాపిక్ అవుతున్నాయి. కేవలం రాజకీయ విమర్శలకి పరిమితం కాకుండా.. పారిశ్రామిక అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, యువతకు ఉపాధి కల్పనా వంటి అంశాలపై ఆయన చేసే విశ్లేషణలు ఇతర రాష్ట్రాల యువ నేతలను సైతం ఆకట్టుకుంటున్నాయి.

**వాస్తవాలకు దగ్గరగా..**

రాజకీయంగా స్థాయి పెరిగింది.. ఒక రాజకీయ పార్టీకి భవిష్యత్ నాయకుడు. ఆపై ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాగల సామర్థ్యం సొంతం చేసుకున్నారు. కానీ ఎక్కడ అతిశయోక్తులకు పోలేదు. వాస్తవాలకు దగ్గరగా ఉంటూ అభివృద్ధి గురించి మాట్లాడే ఆయన శైలికి.. జాతీయస్థాయి నేతలు కూడా ఫిదా అవుతున్నారు. నిన్నటి వరకు ఒక ప్రాంతీయ పార్టీకి లోకేష్ వారసుడు. కానీ ఇప్పుడు దేశవ్యాప్త యువనేతల్లో ఒక ముఖ్యమైన శక్తిగా ఎదుగుతున్నారు నారా లోకేష్. తన తండ్రి చంద్రబాబు జాతీయ రాజకీయాల్లో పోషించిన పాత్ర.. మరోసారి లోకేష్ కు వెతుక్కుంటూ వస్తున్నట్లు కనిపిస్తోంది. చంద్రబాబు కాలం వేరు. ఇప్పటి రాజకీయాలు వేరు. ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా.. ఆధునిక ఆలోచనలతో లోకేష్ సాగిస్తున్న ప్రయాణం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుంది. జాతీయస్థాయిలో లోకేష్ సామర్థ్యం రోజురోజుకు పెరుగుతోంది.



# రెడీమేడ్ నేతలతో ముప్పే

(ఉగ్రపల్లి ధర్మరాజు)

ప్రతి రాజకీయ పార్టీకి ఒక సిద్ధాంతం ఉంటుంది. ఒక రకమైన వైఖరి అనుసరిస్తుంటాయి. నిర్దిష్టమైన భావజాలాలు కూడా ఉంటాయి. వాటిని పూర్తిగా నమ్మేవారు మాత్రమే ఆ పార్టీలో రాణించగలరు. రాజకీయ పార్టీలు సంక్షోభాలను తట్టుకొని నిలబడతాయి అంటే అటువంటి నేతల సహకారంతోనే. ఎందుకంటే కొంతమంది తక్షణ రాజకీయ అవసరాల కోసం పక్క పార్టీల్లోకి మారుతుంటారు. కానీ అటువంటి వారు ఇమడలేరు. నేతల ఆలోచన ధోరణి, నాయకత్వం పట్ల నిబద్ధత లేని వారిని పార్టీలో చేర్చుకున్నా నష్టమే తప్ప లాభం ఉండదు. రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ విషయంలో అటువంటి పరిస్థితి ఉంది. సర్పంచ్ గా ఉన్న ఆయన ఎన్నికలకు నాలుగు రోజుల ముందు జనసేనలో చేరారు. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. ఒక నేతను కాదని ఈయనకు అవకాశం కల్పించారు అప్పట్లో. అంటే గెలుపు గుర్రం అవుతారని భావించారు. కానీ ఇప్పుడు అదే అరవ శ్రీధర్ వివాదంలో చిక్కుకొని.. జనసేన పార్టీని చిక్కుల్లో పడేశారు.

**ఎప్పటికైనా మూల్యం తప్పదు..**

ఏ పార్టీకైనా ఇతర ఇతర పార్టీల రెడీమేడ్ నేతలను చేర్చుకోవడం మూల్యం చెల్లించుకోవడమే. అటువంటివారిని నమ్ముకోవడం కంటే పార్టీ పట్ల ప్రేమ, వీరాభిమానం, నమ్మకం ఉన్న వారికే ప్రాధాన్యం ఇవ్వడం ఉత్తమం. అటువంటి వారే కష్టకాలంలో పార్టీని కాపాడుకుంటారు. అయితే అన్ని పార్టీల్లోనూ ఇటువంటి నేతలు ఉంటారు. కానీ రకరకాల సమీకరణల పేరు చెప్పి రెడీమేడ్ నాయకులకు ప్రాధాన్యం ఇస్తుంటాయి రాజకీయ పార్టీలు. ఎంతో నిబద్ధతతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు ఆ పార్టీ శ్రేణులు. వారిని కాదని అధికారంలోకి వచ్చాక వాలంటీర్ల వ్యవస్థను నమ్ముకున్నారు జగన్. అందుకు 2024 ఎన్నికల్లో మూల్యం చెల్లించుకున్నారు. పార్టీని నమ్మిన వారిని కాకుండా.. రెడీమేడ్ వారిని ఆశ్రయం కల్పిస్తే అలానే ఉంటుంది. ఈ విషయంలో అన్ని రాజకీయ పార్టీలు బాధితులే. బాధిత వర్గాలే.

**కేవలం రాజకీయ అవసరాలే..**

ఇప్పటి రాజకీయ పార్టీలకు రాజకీయ అవసరాలే కనిపిస్తున్నాయి. ఫలానా నాయకుడు వస్తే గెలుపు మాత్రమే అనే రీతిలో ఆలోచన చేస్తారు. గ్రేటర్ హైదరాబాద్ కు చెందిన దానం నాగేందర్ 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ దక్కకపోవడంతో టీడీపీలోకి వచ్చారు. అయితే ఆయనకు తెలుగుదేశం పార్టీ టికెట్ ఇచ్చింది. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు కూడా. అయితే కాంగ్రెస్ పార్టీ ఆ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చింది. దీంతో మారు మాట చెప్పకుండా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయారు. బై పోల్స్ కు వెళ్లగా ఆయన కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. తాజాగా తెలంగాణలో సైతం 2023లో గులాబీ పార్టీ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ పార్టీలోకి దూకేశారు. అప్పుడు టిడిపి చేసిన పని ఇప్పుడు గులాబీ పార్టీ చేసింది. పార్టీ సిద్ధాంతాలపై నమ్మకం లేని వారిని చేర్చుకొని మూల్యం చెల్లించుకుంది.

# ఏపీపై బీజేపీది మౌనమా? వ్యూహమా?

(ఓకే తెలుగున్యూస్)

ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వంలో బిజెపి ఒక భాగస్వామి. కానీ తమ ప్రభుత్వంతో వైసీపీ చెడుగుడు ఆడుకుంటే ఎదుర్కోవడంలో పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ప్రస్తుతం తిరుమల ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున దుమారం రేగింది. ఇంత పెద్ద గొడవ జరిగి కూటమి ప్రభుత్వాన్ని జగన్మోహన్ రెడ్డి టార్గెట్ చేసుకుంటే బిజెపి మొక్కుబడిగా స్పందిస్తోంది. అయితే అది తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రత గురించి అన్న విషయాన్ని గుర్తించుకోవాలి బిజెపి. హిందూ ధర్మ పరిరక్షణ విషయంలో బిజెపి కఠినంగా ఉంది. కానీ తిరుమల తిరుపతి దేవస్థానం ఇష్యూలో వైసిపి ఇంతలా గలాటా చేస్తుంటే బిజెపి ఎందుకు ప్రేక్షక పాత్ర పోషిస్తోంది? అనేది అందరి సందేహం. కోట్లాదిమంది హిందువులు ఆరాధించే తిరుమల స్వామి వారి పట్ల.. వైసీపీ ఎన్నో అపచారాలు చేసింది. ఆ ప్రభుత్వ హయాంలో తప్పిదాలు జరిగాయి. అదే సమయంలో కేంద్రంలో బిజెపి ఉంది. ఇప్పుడు కేంద్రంలో అధికారంలో కొనసాగడంతో పాటు ఏపీలో కూటమి భాగస్వామిగా ఉంది. అయినా సరే పట్టకుండా వ్యవహరిస్తుండడం చూస్తుంటే ఏదో ఒక అనుమానం కలుగుతోంది.




**వైసిపి ఎదురుదాడి..**

వైసిపి హయాంలో నెయ్యిలో కల్తీ జరిగిందని నిర్ధారణ అయింది. కూటమి ఆరోపిస్తున్నట్లు జంతు కొవ్వు కలిసిందని తేలకపోయినా.. కల్తీ జరిగిందన్న విషయం ప్రత్యేక దర్యాప్తు బృందం తేల్చింది. ఇటువంటి సమయంలో వైసీపీ ప్రజల ముందు తలదించుకొని దోషిగా నిలబడాలి. ఆ పని చేయకపోగా తిరిగి ఎదురు దాడి చేస్తోంది. తమకూటమి ప్రభుత్వంపై వైసీపీ ఎదురు దాడి చేస్తున్నా.. ఏపీ బీజేపీ నేతలు పెద్దగా స్పందించకపోవడం అనేది నిజంగా లోటు. జగన్మోహన్ రెడ్డి అన్యమతస్తుడని ఇదే బిజెపి చాలా సందర్భాల్లో ఆరోపణలు చేసింది. అటువంటి నేత పార్టీ ఇప్పుడు తిరుమల లో ఆటలాడుతుంటే.. ఆ పేరుతో రాజకీయ సంక్షోభం సృష్టిస్తుంటే బిజెపి ప్రేక్షక పాత్ర చాలా బాధాకరం.

**మైనస్ గా మారే అవకాశం**

అయితే ఏపీ విషయంలో బిజెపి ఏదో ఒక వ్యూహంతో ఉన్నట్లు అర్థమవుతోంది. రాష్ట్రంలో మత రాజకీయాలు ముదిరితేనే బిజెపికి పట్టు లభిస్తుందనే ఆలోచనతోనా? ఆ వ్యూహంలో భాగంగానే జగన్మోహన్ రెడ్డిని పావుగా వాడుకుంటుందా? అందుకే జగన్ పట్ల మెతక వైఖరి ప్రదర్శిస్తోందా? అయితే బిజెపి మౌనంగా ఉండడం చూసి జగన్మోహన్ రెడ్డి తనకు అండగా ఉందన్న భ్రమ్మలోరిచ్చిపోతున్నారా? అనేది తెలియాల్సి ఉంది. అయితే బిజెపి హై కమాండ్ సూచనతోనే రాష్ట్ర బిజెపి నేతలు వైసిపి విషయంలో ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు అన్నది అనుమానం. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి విషయంలో బిజెపి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తోంది. కానీ అమరావతి, తిరుమల, పారిశ్రామిక పెట్టుబడులు, మెడికల్ కాలేజీల అంశాలపై అడ్డుపడుతుంటే.. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాన్ని గందరగోళంలో నడుతుంటే బిజెపి పట్టించుకోకపోవడం ఏపీ ప్రజల వద్ద ఆ పార్టీకి మైనస్ గా మారే అవకాశం ఉంది. వ్యూహం ఉండవచ్చు కానీ.. దానివల్ల ఈ రాష్ట్రానికి ప్రయోజనం ఉండాలి. బిజెపి రాజకీయాల ఉండాలి. ఇక తెలుసుకోవాల్సింది బిజెపియే....

# రాయలసీమ జగన్ కు చిక్కుతుందా?

(ఓకే తెలుగున్యూస్)

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమైన ప్రాంతం రాయలసీమ. ఆ పార్టీ ఆవిర్భావం నుంచి రాయలసీమ అండగా నిలుస్తూ వస్తోంది. కానీ మొన్నటి ఎన్నికల్లో మాత్రం దారుణంగా ఓడిపోయింది. కేవలం ఏడు చోట్ల మాత్రమే ఆ పార్టీ గెలిచింది. అది కూడా కడపలో నాలుగు సీట్లు, చిత్తూరులో రెండు చోట్ల మాత్రమే గెలవగలిగింది. అయితే రెడ్డి సామాజిక వర్గాన్ని దూరం చేసుకోవడం, అనుకున్న స్థాయిలో రాయలసీమను అభివృద్ధి చేయకపోవడం అంత వ్యతిరేకతకు కారణం అయ్యింది. అయితే రాయలసీమలో బలపడాలని జగన్మోహన్ రెడ్డి గట్టి ప్లాన్ తో ఉన్నారు. అందుకే ఇప్పుడు రాయలసీమలో ఉద్యమ బాట పట్టాలని నిర్ణయించారు. రేవంత్ రెడ్డితో చంద్రబాబు రహస్య ఒప్పందం మూలంగా రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేశారని.. సాక్షాత్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో.. ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమ బాట పడుతోంది. అయితే దీనికి రాయలసీమ ప్రజలు ఎంతవరకు మద్దతు ఇస్తారో చూడాలి.

**టిడిపికి ప్రతికూలం**

వాస్తవానికి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి రాయలసీమ ప్రాంతంలో ఆ పార్టీకి ఏకపక్ష విజయం దక్కలేదు. రాయలసీమ ప్రాంతంలో 52 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఎన్టీఆర్ హయాంలో సైతం ఆ పార్టీకి 25 నుంచి 30 స్థానాలు లోపు మాత్రమే లభించేవి. కాంగ్రెస్ పార్టీ ఎక్కువగా అక్కడ ప్రభావం చూపేది. ఆ పార్టీ తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభావం అధికంగా కనిపించింది. 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. కానీ రాయలసీమలో మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎక్కువ స్థానాలు గెలుచుకుంది. 2019లో అయితే మూడు స్థానాలు తప్పించి మిగతా 49 స్థానాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఖాతాలో పడ్డాయి. అటువంటి చోట మొన్న తెలుగుదేశం కూటమి 45 స్థానాలను కైవసం చేసుకుంది.

**ఆ సామాజిక వర్గం దూరం..**

రాయలసీమలోవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దెబ్బ తినడానికి ప్రధాన కారణం రెడ్డి సామాజిక వర్గం. బీసీలను టార్గెట్ చేసుకున్న జగన్మోహన్ రెడ్డి రెడ్డి సామాజిక వర్గాన్ని పక్కన పెట్టారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి అక్కున చేర్చుకున్న రెడ్డి సామాజిక వర్గం దీనిని జీర్ణించుకోలేకపోయింది. అందుకే మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిలిచింది.



పథకాల మీద అధికార
కాంగ్రెస్ ఆశలు

ప్రభుత్వ వైఫల్యాల మీద
బీఆర్ఎస్ ఫోకస్

సేవ్ తెలంగాణ ఓట్ తెలంగాణ
నినాదంతో బీజేపీ

క్షేత్రస్థాయిలో బలమున్న చోట
కమ్యూనిస్టుల పోటీ

అన్నిపార్టీల జాతకాలు
ఈనెల 13తో తేటతెల్లం

# తెలంగాణలో మునిసి'పోల్స్'



# గెలిచేది ఎవరంటే?

సాధారణంగా అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీల మధ్య యుద్ధ వాతావరణం ఉంటుంది. పోటాపోటీగా నాయకులు విమర్శలు చేసుకుంటారు. నువ్వా నేనా అన్నట్టుగా వ్యవహరిస్తుంటారు. వ్యూహాలు అమలు చేయడం మాత్రమే కాదు.. వాటిని తమకు అనుకూలంగా నడపడంలోనూ క్రియాశీలంగా వ్యవహరిస్తుంటారు.

**ఇప్పుడు మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా**

తెలంగాణలో ఒకప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో యుద్ధ వాతావరణం ఉండేది. ఇప్పుడు మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా అదే స్థాయిలో వాతావరణం కనిపిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో కేసీఆర్ కుటుంబం మీద విమర్శలు చేస్తున్నారు. కేటీఆర్ నుంచి మొదలు పెడితే హరీష్ రావు వరకు కూడా అదే స్థాయిలో ముఖ్యమంత్రికి కౌంటర్ ఇస్తున్నారు. ఫలితంగా మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్ వర్సెస్ కారు పార్టీ అన్నట్టుగా మారిపోయాయి. ఇటీవల స్థానిక ఎన్నికల్లో కమలం పార్టీ కూడా మెరుగైన ఫలితాలు సాధించిన నేపథ్యంలో.. తాను కూడా పురపాలక ఎన్నికల్లో సత్తా చూపిస్తామని కమలం పార్టీ నాయకులు అంటున్నారు. ఇప్పటికే కమలం పార్టీ తమ జాతీయ అధ్యక్షుడిని తెలంగాణకు తీసుకొచ్చింది. ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టింది.

**అన్ని ప్రాంతాలలో పోటీ హోరాహోరీగా..**

తెలంగాణ రాష్ట్రంలో 116 మున్సిపాలిటీలకు ఫిబ్రవరి 11న ఎన్నికలు జరుగుతాయి. ఇవే కాకుండా ఏడు కార్పొరేషన్లు కూడా ఎన్నికలు నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఫలితాలు విడుదలవుతాయి. జనవరి 30వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ పూర్తయింది. ఫిబ్రవరి 3న నామినేషన్ల ఉపసంహరణ కూడా ముగిసింది. మొత్తంగా చూస్తే అన్ని ప్రాంతాలలో పోటీ హోరాహోరీగా ఉంది.

**అదే హవా మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా..**

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నేపథ్యంలో.. ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మెజారిటీ స్థానాలలో గెలుపు తమదేనని చెబుతున్నారు. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీ భారీగా సీట్లను దక్కించుకుంది. ఈ నేపథ్యంలో అదే హవా మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా కొనసాగుతుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో విజయం సాధిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలన మీద మరింత పట్టు లభిస్తుందని.. వచ్చేసారి కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

**ప్రభుత్వ వ్యతిరేకత తమకు అనుకూలంగా..**

ప్రభుత్వ వ్యతిరేకత తమకు అనుకూలంగా ఉంటుందని గులాబీ పార్టీ నేతలు చెబుతున్నారు. అందువల్లే తాము స్థానిక సమస్యలను ఏజెండగా రూపొందించామని.. ఎన్నికలలో ప్రచార అస్తులుగా వాటిని ఉపయోగించుకుంటామని గులాబీ నేతలు చెబుతున్నారు. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి చుక్కలు చూపించామని.. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే ధోరణి కొనసాగిస్తామని కారు పార్టీ నేతలు అంటున్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో ఇప్పటికే తమ పార్టీ అధి నాయకత్వం విధివిధానాలకు పొందించిందని.. వాటికి తగ్గట్టుగా పని చేసుకుంటూ పోతామని కారు పార్టీ నేతలు అంటున్నారు. గ్రేటర్ పరిధిలో కారు పార్టీకి మెజారిటీ ఎమ్మెల్యేలు ఉన్న నేపథ్యంలో.. వారికి పార్టీ అధినాయకత్వం టాస్క్ ఇచ్చినట్టు తెలుస్తోంది. మెజారిటీ స్థానాలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించినట్టు సమాచారం.

**పట్టణ ఓటింగ్ మీద దృష్టి**

ఇక బిజెపి పట్టణ ఓటింగ్ మీద ప్రధానంగా దృష్టి సారించింది. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాలలో తమకు మెరుగైన ఓటు బ్యాంకు ఉందని కమలంపాటి నాయకులు చెబుతున్నారు. అందువల్లే ఆ పార్టీ నాయకులు మునిసిపాలిటీల వారీగా.. కార్పొరేషన్ల వారీగా ఇన్చార్జిలను నియమించారు. అంతేకాదు వారితో పాటు సమీక్షలను నిర్వహిస్తున్నారు. వరుసగా సమావేశాలు కూడా జరుపుతున్నారు. తెలంగాణలో దాదాపు ఐదు కార్పొరేషన్లు.. సగం మున్సిపాలిటీలను దక్కించుకోవాలని కమలం పార్టీ నిర్దేశించుకుంది. అందువల్లే సేవ్ తెలంగాణ.. ఓటు తెలంగాణ అనే నినాదంతో ముందుకు వెళ్తోంది...

**సత్తా చూపించడానికి సిద్ధంగా**

ఈ ఎన్నికల్లో సిపిఎం, సిపిఐ సత్తా చూపించడానికి సిద్ధంగా ఉన్నాయి. క్షేత్రస్థాయిలో కేడర్ ఉన్నచోట సిపిఎం పోటీ చేస్తుంది. అక్కడ ఉన్న పరిస్థితుల ఆధారంగా సిపిఐ రంగంలో ఉంది. తనకు అవకాశాలకు తగ్గట్టుగా అటు కాంగ్రెస్.. ఇటు గులాబీ పార్టీ నేతలతో సంప్రదింపులు జరిపి.. పోటీలో ఉంది. ఇలా అన్ని పార్టీలు తమ తమ ప్రయత్నాలు చేస్తున్నాయి. అంతిమంగా కార్పొరేషన్లు, మునిసిపాలిటీలలో పాగా వేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాయి. ఈనెల 13తో వెలుపడే ఫలితాలు అన్ని పార్టీల జాతకాలు బయటపడతాయి

---

# మావోయిస్టుల సంసార జీవితం

మారిన అన్నల
వ్యవహార శైలి

జనజీవనస్రవంతిలో
కలిసిన తర్వాత
కుటుంబం పై ప్రేమ

ఆసుపత్రుల చుట్టూ
'పునర్ ఆపరేషన్' కోసం
తిరుగుతున్న తీరు

**పచ్చని అడవుల్లో సంవత్సరాల పాటు ఉన్నారు. కుటుంబాలకు దూరమయ్యారు. నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు పోరాటం సాగించారు. కొన్ని సందర్భాలలో తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొన్నారు. కొందరైతే ప్రాణాలను కూడా వదిలేశారు. ఇప్పుడిక ఉద్యమాన్ని ముందుకు కొనసాగించలేని పరిస్థితి ఏర్పడింది. అన్ని వైపులా ఒత్తిడి పెరిగిపోయింది. అడుగు ముందుకు వేసే పరిస్థితి లేదు. నినాదాన్ని గట్టిగా చెప్పే అవకాశం లేదు. పీడిత వర్గాల కోసం గొంతు సవరించే సందర్భం లేదు. ఇక లాభం లేదనుకొని మావోయిస్టులు వెనుకడుగు వేస్తున్నారు. జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నారు. ఎర్రజెండాను భుజాన వేసుకున్న వారంతా ఇప్పుడు సామాన్య మనుషులుగా జీవిస్తున్నారు.**

**మావోయిస్టులు మినహాయింపు కాదు**

సహజంగా మనిషనేవాడు ఆశాజీవి. తనకంటూ ఒక భార్య.. ఒక కుటుంబం ఉండాలని కోరుకుంటాడు. దీనికి మావోయిస్టులు కూడా మినహాయింపు కాదు. ఇప్పుడు ఉద్యమం చేసే అవకాశం లేదు. గట్టిగా పిడికిలి బిగించే సందర్భం కూడా లేదు. అందువల్లే మావోయిస్టులు ఇప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో సంసార జీవితాన్ని మొదలుపెట్టారు. ఒకప్పుడు ఏ ఉద్యమం కోసం అయితే త్యాగాలు చేశారో.. ఇప్పుడు అదే మావోయిస్టులు సరికొత్త జీవితాన్ని ప్రారంభించారు.

**అమిత్ షా చెప్పినట్టుగానే..**

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చెప్పినట్టుగానే ఆపరేషన్ కగార్ ద్వారా దేశంలో మావోయిస్టులను, వామపక్ష తీవ్రవాదాన్ని రూపుమాపుతామని అన్నారు. దానికి తగ్గట్టుగానే కేంద్రం అడుగులు వేయడం.. బలగాలు దేశవ్యాప్తంగా విస్తృతంగా ఆపరేషన్లు చేపట్టడంతో.. మావోయిస్టులు చనిపోయారు. ఇందులో చాలామంది జనజీవన స్రవంతిలో కలిశారు. ఒడిశా నుంచి మొదలుపెడితే చతిస్గడ్





వరకు.. మహారాష్ట్ర నుంచి మొదలు పెడితే తెలంగాణ వరకు ప్రాబల్యంగా ఉన్న మావోయిస్టులు ఒక్కొక్కరుగా లొంగిపోతున్నారు. కొందరైతే ఎదురుకాల్పుల్లో నేలకు ఒరిగి పోతున్నారు. తద్వారా మావోయిస్టుల బలం కాస్త తగ్గిపోతుంది. కేంద్ర ప్రకటించినట్టుగానే ఈ మార్చి నెల వరకు మావోయిస్టుల ఉనికి దేశవ్యాప్తంగా ప్రశ్నార్థకం అయ్యే అవకాశం కనిపిస్తోంది.

మావోయిస్టులు కొంతమంది జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. ఇంకా కొంతమంది పోలీసుల ఎదుట లొంగిపోయి.. సమాజంలో కలిసిపోతున్నారు. వీరంతా కూడా ప్రభుత్వాలు ఇచ్చే ప్రోత్సాహకాలతో ఆర్థికంగా భరోసా పొందుతున్నారు. జనజీవన స్రవంతిలో కలిసిన తర్వాత మావోయిస్టులు తమ సంసార జీవితాన్ని మళ్లీ ప్రారంభించబోతున్నట్టు తెలుస్తోంది.

ఈ క్రమంలోనే ఉద్యమంలో ఉన్నప్పుడు మావోయిస్టులు పిల్లలు పుట్టకుండా ఆపరేషన్లు చేయించుకునేవారు. అయితే ఇప్పుడు జనజీవన స్రవంతిలో కలిసిన తర్వాత మళ్ళీ వారు పిల్లలను కనడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే మళ్లీ ఆపరేషన్లు చేయించుకుని.. సంసార జీవితంలో పాల్గొంటున్నారు. తమకంటూ ఒక కుటుంబాన్ని ఏర్పరచుకుంటున్నారు.. ఇటీవల కాలంలో జనజీవన స్రవంతిలో కలిసిపోయిన మావోయిస్టులు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. వారంతా ఆపరేషన్లు చేయించుకుని మళ్ళీ పిల్లల్ని కనడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

**ఉద్యమం ఉద్ధరణకు తోడ్పడాలి**

"ఒక ఉద్యమం సమాజ ఉద్ధరణకు తోడ్పడాలి. ప్రజల సమస్యలకు పరిష్కార బాట చూపించాలి. అలా కాకుండా రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా.. వ్యవస్థలను లెక్కచేయకుండా ఇష్టానుసారంగా హింస కు పాల్పడితే దానిని ఉద్యమం అనరు. రాజ్యానికి వ్యతిరేకంగా ప్రజలను హింసిస్తే దానిని పోరాటం అనరు. ఇప్పటికే మావోయిస్టులు దీన్ని గుర్తించాలని" భారతీయ జనతా పార్టీ నాయకులు అంటున్నారు..

పాక్ కు ప్రతిరోజూ

# మూసళ్ల పండగే



**భారత్ తో టీ 20 వరల్డ్ కప్ మ్యాచ్ బాయ్ కాట్ చేసిన ఫలితం**

**ఆగ్రహంగా అంతర్జాతీయ క్రికెట్ మండలి**

**కఠిన చర్యలకు ఉపక్రమిస్తుందని మీడియాలో వార్తలు**

**అదే గనుక జరిగితే పాకిస్థాన్ లో క్రికెట్ మనుగడ చాలా కష్టం**

**ఇప్పటికే అత్తెసరు ఆదాయంతో నెట్టుకొస్తున్న పాక్ క్రికెట్ బోర్డు**

**శంకర్ దాదా ఎంబిబిఎస్ సినిమా చూశారా.. అందులో చిరంజీవి పరేష్ రావెల్ ను ఉద్దేశించి ఇన్ ఫ్రంట్ దేర్ ఇస్ క్రొకోడైల్ ఫెస్టివల్.. అని అంటుంటాడు. ఇప్పుడు పాకిస్తాన్ క్రికెట్ జట్టుకు కూడా ఐసీసీ నుంచి ఇదే పరిస్థితి ఎదురయ్యే అవకాశం కనిపిస్తోంది. టి20 వరల్డ్ కప్ లో టీమిండియాతో మ్యాచ్ ఆడబోమని పాకిస్తాన్ చెప్పిన నేపథ్యంలో.. పరిస్థితులు మొత్తం పాకిస్తాన్ క్రికెట్ జట్టుకు ఎదురు తంతున్నాయి.**

**(ఓకే తెలుగు, స్పోర్ట్స్ )**

పాకిస్తాన్ తీసుకున్న నిర్ణయం ఆర్థికంగా.. ఇంకా అనేక రకాలుగా జట్టుకు తీవ్రమైన నష్టం కలిగించే అవకాశాలు కనిస్తున్నాయి. అంతేకాదు, భవిష్యత్ కాలంలో పాకిస్తాన్ జట్టు మరింత ఒత్తిడి ఎదుర్కొనే ప్రమాదం ఉందని స్పష్టం చేస్తున్నాయి. పాకిస్తాన్ దేశం తీసుకున్న నిర్ణయం వల్ల పాకిస్తాన్ క్రికెట్ జట్టుకు ఎదురయ్యే నష్టాలను క్రికెట్ విశ్లేషకులు స్పష్టంగా చెబుతున్నారు. ఇప్పటికే చాలామంది రకరకాలుగా విశ్లేషణ చేశారు. వారందరూ చెప్పిన సమాచారాన్ని క్రోడీకరిస్తే.. పాకిస్తాన్ క్రికెట్ భవిష్యత్తు కాలంలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందో ఊహిస్తేనే భయంగా ఉంది.

కొలంబోలో ఫిబ్రవరి 15న భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. దీనికి సంబంధించి టికెట్లు మొత్తం అమ్ముడుపోయాయి. అంతేకాదు ఈ మ్యాచ్ నేపథ్యంలో ఈ యాడ్ స్లాట్ లు కూడా బుక్ అయ్యాయి. వీటిని భారీ ధరకు అనేక కంపెనీలు బుక్ చేసుకున్నాయి. ఇప్పుడు మ్యాచ్ రద్దు అవుతుంది కాబట్టి జియో హాట్ స్టార్ కు ఊహించిన ఆదాయం రాదు. పైగా యాడ్ స్లాట్ లు క్యాన్సిల్ అవుతాయి. తద్వారా జియో హాట్ స్టార్ భారీగా ఆదాయాన్ని కోల్పోయే ప్రమాదం ఉంటుంది. కేవలం జియో హాట్ స్టార్ మాత్రమే కాదు.. ఐసీసీ కూడా భారీగా ఆదాయాన్ని నష్టపోతుంది. అలాంటప్పుడు ఈ నష్టాన్ని అటు ఐసిసి.. ఇటు జియో హాట్స్టార్ పాకిస్తాన్ క్రికెట్ బోర్డు నుంచి వసూలు చేసే అవకాశం లేకపోలేదని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు.

పాకిస్తాన్ క్రికెట్ జట్టు టీమ్ ఇండియాతో మ్యాచ్ ఆడే అవకాశం లేదని స్పష్టం చేసిన నేపథ్యంలో.. ఐసీసీ కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుంది. ముఖ్యంగా టోర్నమెంట్ నుంచి పాకిస్తాన్ జట్టును పూర్తిగా బహిష్కరించే ప్రమాదం లేకపోలేదు. అంతేకాదు వార్షిక ఆదాయాన్ని ఐసిసి పంపిణీ చేయకుండా నిలిపివేస్తుంది. ద్వైపాక్షిక సిరీస్ లలో అనేక రకాలుగా ఐసీసీ ఆంక్షలు విధిస్తుంది. ర్యాంకులు, డబ్ల్యూటీసి పాయింట్ల వంటి వాటిల్లో కూడా ఐసీసీ కఠినమైన నిబంధనలు విధిస్తుంది. అంతేకాదు, భారత్ తో మ్యాచ్ బాయ్ కాట్ చేసిన నేపథ్యంలో.. జియో హాట్ స్టార్ కోల్పోయిన ఆదాయాన్ని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చెల్లించాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

---

## డబ్ల్యూపీఎల్ లో ఈగిల్--ఫీనిక్స్ యుద్ధం

# స్మృతి, జెమిమాలలో గెలుపెవరిది?

మహిళల ప్రీమియర్ లీగ్ కేవలం ఫోర్లు, సిక్సర్ల హోరు మాత్రమే కాదు.. అది వ్యూహాల ప్రతివ్యూహాల సంగ్రామం. ఈ యుద్ధ భూమిలో ఇప్పుడు ఇద్దరు ధీరవనితలు ముఖాముఖి తలపడుతున్నారు. ఒకరు రాచరికపు హుందాతో లక్ష్యాన్ని వేటాడే 'ఈగిల్' స్మృతి మంధానా, మరొకరు బూడిద నుంచి పుట్టి ఆకాశమే హద్దుగా ఎగిసే 'ఫీనిక్స్' జెమిమా రోడ్రిగ్స్.

**స్మృతి మంధానా: స్థిరత్వానికి మారుపేరు**

స్మృతి ఆటతీరు ఒక నిశ్శబ్ద తుపాను. మైదానంలో ఆమె అడుగు పెట్టిందంటే ప్రత్యర్థి బౌలర్లలో గుబులు మొదలవుతుంది. ఆమె నాయకత్వ శైలిలో ఒక ప్రత్యేకత ఉంది. వికెట్లు పడుతున్నా, ఒత్తిడి పెరుగుతున్నా ముఖంలో చిరునవ్వు చెదరకుండా జట్టును నడిపించడం స్మృతికే సాధ్యం. ఆమె బ్యాటింగ్ ఒక కావ్యమైతే, ఆమె కెప్టెన్సీ ఒక పక్కా వ్యూహం. క్వాలిటీ క్రికెట్‌కు మారుపేరుగా నిలుస్తూ యువ క్రీడాకారిణులకు క్రమశిక్షణ అంటే ఏమిటో ఆమె నిరూపిస్తున్నారు.

**జెమిమా రోడ్రిగ్స్: పోరాట పటిమకు నిలువుటద్దం**

జెమిమా ప్రయాణం ఒక స్ఫూర్తిదాయక పాఠం. విమర్శలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా తన బ్యాట్‌తోనే సమాధానం చెప్పడం ఆమె నైజం. క్రీజులో ఉన్నప్పుడు బౌలర్ ఎవరన్నది ఆమెకు అనవసరం. బంతి మెరిట్ చూసి బాదడమే ఆమె పని.



**మహిళల ప్రీమియర్ లీగ్ కేవలం ఫోర్లు, సిక్సర్ల హోరు మాత్రమే కాదు.. అది వ్యూహాల ప్రతివ్యూహాల సంగ్రామం. ఈ యుద్ధ భూమిలో ఇప్పుడు ఇద్దరు ధీరవనితలు ముఖాముఖి తలపడుతున్నారు. ఒకరు రాచరికపు హుందాతో లక్ష్యాన్ని వేటాడే 'ఈగిల్' స్మృతి మంధానా, మరొకరు బూడిద నుంచి పుట్టి ఆకాశమే హద్దుగా ఎగిసే 'ఫీనిక్స్' జెమిమా రోడ్రిగ్స్.** (ఓకే తెలుగు, స్పోర్ట్స్ )

మ్యాచ్ చేజారిపోతుందన్న తరుణంలో అసాధారణ ఇన్నింగ్స్‌తో ఫలితాన్ని తలకిందులు చేయగల సత్తా ఆమె సొంతం. పడి లేచిన కెరటంలా ఒక ఫీనిక్స్ లా.. ప్రతి ఓటమి నుంచి పాఠం నేర్చుకుని మరింత బలంగా తిరిగి రావడం జెమిమా ప్రత్యేకత.

**రెండు విభిన్న తత్వాల సమరం**

ఈ పోరు కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య కాదు.. నియంత్రణ , ప్రతిఘటన మధ్య జరుగుతున్న పోటీ. లీగ్ దశలో స్మృతి మంధానా చూపించే స్థిరత్వం జట్టును అగ్రస్థానంలో నిలబెడితే.. నాకౌట్ వంటి కీలక సమయాల్లో జెమిమా చూపే తెగింపు అద్భుతాలను సృష్టిస్తుంది. "స్మృతి మంధానా 'నాణ్యతే గుర్తింపు' అని నేర్పిస్తే జెమిమా రోడ్రిగ్స్ 'ఓటమి అంతం కాదు' అని పోరాటపటిమను నిరూపిస్తోంది."

చివరికి ఈ యుద్ధంలో గెలిచేది ఎవరైనా.. అంతిమ విజయం మాత్రం భారత మహిళా క్రికెట్‌దే. ఈగిల్ ఎత్తులకు ఎగిరినా.. ఫీనిక్స్ మంటల్లోంచి పుట్టినా.. డబ్ల్యూపీఎల్ చరిత్రలో ఈ ఇద్దరి పోరాటం ఒక స్వర్ణ అధ్యాయంగా నిలిచిపోతుంది. వీరు సృష్టించే ఈ వేడి, రాబోయే తరాల మహిళా క్రికెటర్లకు ఒక గొప్ప బాటను నిర్మిస్తోంది

---

## ఇషాన్ కిషన్ మెరుపుల వెనక

# విరాట్ కోహ్లీ

**(ఓకే తెలుగు, స్పోర్ట్స్ )**

ఇటీవల న్యూజిలాండ్ జట్టుతో జరిగిన ఐదు టి20 మ్యాచ్ల సిరీస్లో టీమిండియా ఆటగాడు ఇషాన్ కిషన్ అదరగొట్టాడు. ఒక సెంచరీ, హాఫ్ సెంచరీ తో దుమ్ము రేపాడు. తద్వారా టి20 వరల్డ్ కప్ లో భారీగా పరుగులు చేయగల సత్తా ఉన్న ఆటగాడిగా ఆవిర్భవించాడు. ఈ నేపథ్యంలో మీడియాలో ఇషాన్ గురించి విపరీతమైన చర్చ నడుస్తోంది.

న్యూజిలాండ్ సిరీస్ కు ఎంపిక కాక ముందు ఇషాన్ రెండు సంవత్సరాల పాటు జట్టుకు దూరంగా ఉన్నాడు. ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో అతడు డొమెస్టిక్ క్రికెట్లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఝార్ఖండ్ జట్టుకు నాయకుడిగా వ్యవహరించాడు. ఆ జట్టుకు తొలిసారి డొమెస్టిక్ ట్రోఫీ అందించాడు. ఆ సిరీస్ లో అతడు పరుగుల ప్రవాహం కొనసాగించాడు. అతడు అదిరిపోయే రేంజ్ లో బ్యాటింగ్ చేసిన నేపథ్యంలో మేనేజ్మెంట్ న్యూజిలాండ్ సిరీస్ లో అవకాశం ఇచ్చింది.

న్యూజిలాండ్ సిరీస్ లో తిలక్ వర్మ చోటు దక్కించుకున్నప్పటికీ.. గాయం వల్ల అతడిని మేనేజ్మెంట్ పక్కన పెట్టింది. అతడి స్థానంలో ఇషాన్ కిషన్ కు చోటు కల్పించింది. వచ్చిన అవకాశాన్ని ఇషాన్ కిషన్ సద్వినియోగం చేసుకున్నాడు. సంజు శాంసన్ విఫలమైనచోట అతడు మెరిశాడు. చివరికి త్రివేంద్రంలో జరిగిన మ్యాచ్లో ఏకంగా సెంచరీ కూడా చేశాడు.



ఇషాన్ కిషన్ స్థాయిలో ఆడటం వెనుక ఉన్న ఆటగాడు మరెవరో కాదు.. అతడే టీం ఇండియా లెజెండ్రీ ప్లేయర్ విరాట్ కోహ్లీ. ఒకానొక దశలో మానసికంగా ఒత్తిడికి గురవుతున్న కిషన్ కు విరాట్ కోహ్లీ ఓదార్పును కలిగించాడు. 2020 ఐపిఎల్ సీజన్లో ముంబై జట్టు తరఫున కిషన్ 516 పరుగులు చేశాడు. కానీ 2021 కి వచ్చేసరికి అతని పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పది మ్యాచ్లలో కేవలం 241 పరుగులు మాత్రమే చేశాడు. ఆ సమయంలో బెంగళూరు జట్టుతో జరిగిన మ్యాచ్లో విరాట్ కోహ్లీ ఇషాన్ తో సంభాషించాడు.. విరాట్ కోహ్లీ పక్కకు రావడంతోనే కిషన్ ఏడ్చాడు. వెంటనే విరాట్ అతడి భుజం మీద చేయి వేసి ఓదార్చాడు. 2022లో కిషన్ 121 బంతుల్లో డబుల్ సెంచరీ చేశాడు. ఆ సమయంలో నాన్ స్ట్రైకర్ గా విరాట్ కోహ్లీ ఉన్నాడు.